ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ : కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ ఏఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నియోజకవర్గానికి చెందిన 199 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కల్యాణలక్ష్మి పథకం త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నెల రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తాసీల్దార్ హరిబాబు, ఎంపీపీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

శాలిగౌరారం : పెర్కకొండారంలో శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, జనవరి 21: మండలంలోని పెర్కకొండారం, ఊట్కూర్ గ్రామాలకు చెందిన మాచర్ల శ్రీకాంత్, కప్పల లింగయ్య మృతి చెందారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి, శానాల యుగేంధర్‌రెడ్డి, ఇంతియాజ్, నోముల జనార్దన్, వేముల గోపినాథ్, పాకాల సతీశ్, రావుల శ్రీను, శీలం శంకర్, వేముల శ్రీకాంత్, కప్పల వెంకన్న ఉన్నారు.

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడ్, జనవరి 21 : కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి బీఆర్ఎస్ కార్యకర్త వంశీధర్‌రెడ్డి ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా భగత్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ వంశీధర్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేడి వెంకన్న పోస్టు తొలగించాలని బెదిరించడంతోపాటు కులం పేరుతో దూషించడం తగదన్నారు. అంతేకాకుండా దివ్యాంగుడైనా వంశీధర్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ విషయంలో సాగర్ ఎమ్మెల్యే లండన్ నుంచి ఫోన్ చేసి వెంకన్నకు వత్తాసు పలకడం, వంశీధర్ రెడ్డికి వ్యతిరేకంగా వెంకన్న ఇచ్చే ఫిర్యాదును తీసుకోవాల్సిందిగా పోలీసులకు చెప్పడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పరిపాలన అందించాలి కానీ.. కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలకు దిగజారొద్దని హితవు పలికారు.

ఈ నెల నుంచి సాగర్ నియోజకవర్గంలో ప్రజలు ఎవరూ కరెంటు బిల్లులు కట్టవద్దని, విద్యుత్‌అధికారులు, సిబ్బంది బిల్లులు కట్టమని ఇబ్బంది పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోనియాగాంధీ కరెంట్ బిల్లులు కడుతారని మాటలను గుర్తు చేయాలని సూచించాను. సమావేశంలో సర్పంచ్ జక్కుల భాస్కర్, కుర్మాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాల మల్లేశ్,మేకల వెంకట్ రెడ్డి, పిల్లి అభినయ్ యాదవ్, బొంగరాల శ్రీను, శేషగిరి, సతీశ్, బొంగరాల నరేశ్, ఇటికల శివ, మైలారపు లింగస్వామి, భీమనపల్లి ఆంజనేయులు, పగిళ్ల భాస్కర్, మేడి లింగయ్య, కుందారపు గిరి, మహేందర్, శంకర్, పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుల నియామకంలో బీసీలకు మొండి చేయి : లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు ప్రభుత్వ సలహాదారుల్లో ఒక్కరిని కూడా బీసీలను నియమించలేదని, మొండి చెయ్యి చూపిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 55 శాతానికి పైగా ఉన్న బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో సైతం ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని, హైకోర్టు అడ్వకేట్ జనరల్, అసిస్టెంట్ జనరల్‌లో కూడా సామాజిక న్యాయం పాటించలేదని విమర్శించారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

తిప్పర్తి, జనవరి 21 : తిప్పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్ద సూరారం గ్రామ శివారులో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలో నుంచి గొలుసు ఎత్తుకెళ్లారుజ. ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద సూరారం గ్రామానికి చెందిన కొమ్మగోని సుశీల పొలం వద్ద నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నంబర్ ప్లేటు లేని బైక్‌పై వచ్చి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కుని వెళ్లారు. సుశీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, AREY NIRANJAN REDDY S/o. BUCHI REDDY, R/o. H.No. 1-1-439/1, Nehru Nagar, Suryapet-508213, TS, changed my name as ARE NIRANJAN REDDY
NT-319669

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-AI

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-AII

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

మాల్ : గొల్లపల్లిలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, జనవరి 21: నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. చింతపల్లి మండలం తక్కెళ్లపల్లిలో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, సీసీరోడ్డు, గొల్లపల్లి, రాయినిగూడెం, దేన్యా తండాతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలతో పాటు తీదేడులోని ఆరోగ్య సబ్ కేంద్రం, సీసీరోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించి మా ట్లాడారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణాలు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులకు ప్రజలు సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో మహిళా, శిశుసంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్మన్ కంకణాల ప్రవీణా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్, కంకణాల వెంకట్ రెడ్డి, యాచారపు యాదగిరి, సర్పంచులు సత్తమ్మ, కాయితి జితేందర్‌రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, రాజకొండ రుద్రమాదేవి ప్రసాద్, శ్వేతా శ్రీశైలం గౌడ్, సంజీవరెడ్డి, హరి నాయక్, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ టీచర్ కుటుంబానికి పరామర్శ

చింతపల్లి మండలం ఎం.మల్లేపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వైద్యుల వసంత ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కేశగోని రవీందర్‌గౌడ్, ఎరుకుల వెంకటయ్య గౌడ్, హరినాయక్, గండు శ్రీనివాస్, మహ్మద్ సజీర్‌షఫీ, పర్వతాలు, అజార్, రాజుగౌడ్ ఉన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం కొత్త కార్యవర్గం

నాంపల్లి, జనవరి 21 : వ్యవసాయ కార్మిక సంఘం కొత్త కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బొల్లూరు నర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా కోరె సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా బుషిపాక యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరళ్ల సైదులు సహాయ కార్యదర్శిగా బుషిపాక ప్రశాంత్, కోశాధికారిగా పోశం నర్సింహ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యవర్గ సభ్యులు గిరి స్వామి, సైదమ్మ, కోరె అంజయ్య, వెంకటయ్య, నక్క ఈదయ్య పాల్గొన్నారు.

గుండెపోటుతో గ్రంథాలయ అధికారి మృతి

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 21 :పీఏపల్లి గ్రంథాలయ శాఖ అధికారి బొల్లిగోర్ల అంజయ్య ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అంజయ్య స్థానిక గ్రంథాలయంలో కింద స్థాయి నుంచి పనిచేస్తూ వచ్చాడు. తెల్లవారుజామున తన నివాసంలో గుండెపోటుకు గురి కావడంతో దేవరకొండ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి పరామర్శించారు.

శీత్లాతండాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

గ్రామస్తులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తిరుమలగిరి(సాగర్), జనవరి 21: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని శీత్లాతండాలో యూబీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలను అధికారులు ఎల్ ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు వివరించారు. సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, మహిళలకు, బాలలకు సరైన పౌష్టికాహారం వంటి పథకాల గురించి ప్రజలకు తెలిపారు. అనంతరం సంకల్ప యాత్ర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నేతాపురం హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ శిబిరం నిర్వహించి ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో ముకుందాపురం బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రాంరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ ఆర్.మౌనిక, ఏఎన్ఎం సరిత, అక్బర్ పాల్గొన్నారు.

దాసాంజనేయ ఆలయంలో స్వచ్ఛతా కార్యక్రమం

దాసాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

అడవిదేవులపల్లి, జనవరి 21: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన మందిర్ క్షేత్ర విశేష స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని దాసాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు కూరాకుల రవీందర్ మాట్లాడుతూ ప్రధాని మోడి పిలుపు మేరకు ఆలయాన్ని శుభ్రం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేశ్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి : జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి

ఖుదాభక్షిపల్లిలో యువతకు క్రికెట్,వాలీబాల్ కిట్‌లను అందజేస్తున్న జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి

మర్రిగూడ, జనవరి 21 : యువత క్రీడల్లో ప్రతిభను కనబర్చి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా ఖుదాభక్షిపల్లిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన మర్ల ప్రవీణ్ టీమ్‌కు ఆదివారం వాలీబాల్ కిట్‌తో పాటు నగదు బహుమతిని జడ్పీటీసీ అందజేశారు. అలాగే క్రికెట్ పోటీల్లో పాల్గొన్న జట్టుకు కిట్లు ఆయన అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండు గౌడ్, ఉప సర్పంచ్ మైలారపు పార్వత మ్మగిరేశ్, యూత్ ఆర్గనైజర్ తోకల నరేశ్, బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు.

ఛాయా సోమేశ్వరాలయంలో సినీ నటి గీతాసింగ్ పూజలు

పూజలు చేస్తున్న సినీ నటి గీతాసింగ్

రామగిరి, జనవరి 21: పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయాన్ని సినీ నటి గీతాసింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ముక్కంటిని దర్శించుకుని అభిషేకం చేశారు. కార్యక్రమంలో అర్చకులు, ప్రముఖులు, ఆలయ నిర్వాహకులున్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న నల్లమోతు సిద్ధార్థ

మాడ్గులపల్లి, జనవరి 21: సంక్రాంతి సందర్భంగా మండలంలోని కుక్కడం గ్రామంలో నిర్వహించిన కుక్కడం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ అలుగుబెల్లి గోవిందర్ రెడ్డి, నాయకులు రాబర్ట్, పద్మ, నకిరేకంటి శ్రీను, సోములు, నూకపంగ సాయి, మణి, ఉదయ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, జనవరి 21 :చిట్యాల పట్టణంలోని 1993-94 బ్యాచ్ జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. బాల్య మిత్రులందరూ ఒకే చోట కలువడంతో చెప్పలేని ఆనందంతో గడిపారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యాదయ్య, గోవర్ధనచారి, మల్లికార్జున్, నర్సింహచారిని శాలువాలు, పూలమాలతో సన్మానించి మోమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొనుగోటి నాగేశ్వర్‌రావు, తోకల సత్తిరెడ్డి, చింతపల్లి నర్సింహ, తిరుపాల యాదగిరి, మన్నెం సైదులు, యేళ్ల చంద్రశేఖర్, ఇబ్రహీం, పోశబోయిన సైదమ్మ, ఇమ్మడి జ్యోతి, మంజుల, నాగమణి, శ్రీవిద్య పాల్గొన్నారు.

ఏకాదశి మహా యజ్ఞం

కట్టంగూర్, జనవరి 21 : మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామితో పాటు కనకదుర్గాదేవి, చక్రం, శివలింగాలకు పంచా మృత అభిషేకాలు చేశారు. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసాశర్మ, కౌలక్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో యాగక్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, ఇల్లెందుల కృష్ణమూర్తి మణెమ్మ, కొత్త రాంమూర్తి శోభ, రాపోలు వెంకటేశ్వర్లు లక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

నార్కట్‌పల్లి జనవరి 21: మండలంలోని ఏపీ లింగోటంలో యువత ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను కాంగ్రెస్ నాయకుడు చల్లా తేజ ఆదివారం ప్రారంభించారు. అనంతరం క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న దాసరి వెంకన్నను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

గుర్రంపోడ్, జనవరి 21 :మండలంలోని కోప్పోలు గ్రామ సీతారామచంద్ర ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన కజ్జం సుధాకర్-జ్యోతి,కజ్జం శివశంకర్-సౌమ్య, కజ్జం దినేశ్-నిత్య దంపతులు రూ. 1,01, 116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుగుడు జ్యోతీలింగారెడ్డి,రైతుబంధు సమితి మండల కన్వీనర్ బల్గూరి నగేశ్ గౌడ్, ఐతగోని వెంకటేశం, తేలుకుంట్ల రవి కుమార్, పందుల రవి, నెహ్రూ పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న దాతలు

ఇండోర్ స్టేడియాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 21: ఇండోర్ స్టేడియాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య స్మారక క్రీడోత్సవాల్లో భాగంగా నకిరేకల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న షటిల్ పోటీలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కాసేపు షటిల్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం అధ్యక్షుడు కొండ యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, టౌన్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ మాచర్ల దశరథ, న్యాయవాది నోముల గోవిందరాజు, అవుట్ డోర్ స్టేడియం అధ్యక్షుడు శ్రీధర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సైదులు, కౌన్సిలర్లు సుకన్య, వెంకన్న పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ పట్టణంలోని డీటీఎఫ్ జోనల్ శాఖ కార్యాలయంలో డీటీఎఫ్-2024 క్యాలెండర్, డైరీను ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశం, నకిరేకల్ అధ్యక్షుడు యాకూబ్ అలీ, భూపాల్, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

కట్టంగూర్: మండలంలోని అయిటిపాముల పంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో రివర్ నిమ్స్ నల్లగొండ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులంతా ఏకమై ఎఫ్‌పీఓను ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం ఎం.వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఉద్యానవన శాఖ అధికారి రావులు విద్యాసాగర్, ఐఆర్‌డీఎస్ రమేశ్‌రెడ్డి, చైర్మన్ సైదమ్మ. మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు లింగారెడ్డి, అనంతరెడ్డి, ధర్మారెడ్డి, కొమ్ము రాజు, వైద్యులు పాల్గొన్నారు.

మహేశ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

చిన్నాయిగూడెంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

తిప్పర్తి, జనవరి 21: తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన బైరగోని మహేశ్ ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికి అందివచ్చిన కుమారుడుని కొల్పోవడం చాలా బాధకరమన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తండు సైదులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, బైరగొని శ్రీనివాస్, వనపర్తి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నాగం వర్షిత్‌రెడ్డి బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 21: బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ వివిధ విభాగాల శ్రేణులు ,కార్యకర్తలు ఆయనను సత్కారించి అభినందించారు.

హరిబాబుకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

మిర్యాలగూడ రూరల్ : హరిబాబు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, జనవరి 21 : మండలంలోని దుబ్బతండా సర్పంచ్ మా లోతు అంజమ్మ కుమారుడు బీఆర్ఎస్ యువజన నాయకుడు హరిబాబు ప్రథమ వర్ధంతి ఆదివారం గ్రామంలో జరిగింది. బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నివాళు లర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ సుజాతా బాలూనాయక్, సర్పంచులు చౌగాని భిక్షం గౌడ్, లలితాసక్రూనాయక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ధనావత్ చీన్యానాయక్, మురళి, కల్యాణ్ పాల్గొన్నారు.

నాగరాజుకు బసవ రత్న అవార్డు

బసవరత్న అవార్డును అందజేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర్

నల్లగొండ రూరల్,జనవరి 21: వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు బసవ రత్న అవార్డు అందుకున్నారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లింగ బలిజ సంఘం అభివృద్ధికి నాగరాజు చేస్తున్న కృషికి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఈశ్వరప్ప, అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రసాద్, ఉప్పు శేఖర్, పరమేశ్ నాగరాజుకు అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

తూకాల్లో మోసానికి పాల్పడితే చర్యలు

కొండమల్లేపల్లి : చికెన్ సెంటర్‌లో తూకాల కాంటాను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

కొండమల్లేపల్లి, జనవరి 21 : తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాస్ హెచ్చరించారు.కొండమల్లేపల్లి పట్టణంలోని పలు కూరగాయలు, చికెన్, మటన్ దుకాణాలను ఆదివారం ఆయన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వివిధ రకాల దుకాణాల యజమానులు తూకంలో మోసం చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వ్యాపారి విధిగా ప్రతి ఏటా దుకాణంలో వినియోగించే కాంటా, బరువు, రాళ్లపై ముద్రలు వేయించుకోవాలని సూచించారు. తూకంలో తేడా వస్తే ప్రజలు వేంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అయన వెంట సిబ్బంది సైదులు, సైదానాయక్ పాల్గొన్నారు.